# పరిధి

శ్రీ జీవన్ బాబు

కుమారి సుధ బర్త్ డే!—

ప్రత్యేక ఆహ్వానాన్ని పురస్కరించుకొని, రాజశేఖరానికి వెళ్ళక తప్పింది కాదు. అయిన దింటివరకు ఆఫీసు ఫైళ్ళలో మునిగి బైట పడ్డాడు. ఇంటికి వచ్చేసరికి అరుణ ఇంకా తయారుగా లేదు. త్వరగా తయారుకమ్మని పురమాయిస్తూ, తనూ మేకప్ కావడానికి బాత్ రూమ్ లోకి వెళ్లాడు. తెమల్చుకొని బయలుదేరేసరికి ఏడుగంట లయింది.

తను ప్రజెంటుచేయ దలుచుకొన్న ఫోటో వైపు ఒక్కసారి నిశ్చింతగా చూసాడు. అప్రయత్నంగా హృదయంలో మరుగున పడిన వ్యథతిరిగి చెలరేగింది. రెప్ప వాల్చకుండా క్షణం ఫోటోమీదనుండి దృష్టి మరల్చలేక పోయాడు. వ్యథిత హృదయంతో పాగ్సిల్ చేసి చప్పగా సోఫాలో కూర్చుండిపోయాడు. ముఖంలో రంగులు మారుతున్నాయ్. క్షణం క్రిందటున్న ఉత్సాహం మటుమాయమైంది. వెళ్ళాలనిపించలేదు. ప్రత్యేకించి మరీ, మరీ చెప్పారు సుధ నాన్నగారు. తన ముఖంలోని భావాలను ఇతరులు చదవటానికి ఆస్కారం లేకుండా కప్పిపుచ్చుతూ అరుణతో బయలు దేరాడు.

కలర్ లైటింగ్ ఫోకసులతో దేదీప్యమానంగా అలంకరించబడి ఉందాభవనం పాత, క్రొత్త కలియకలతో చాలా సందడిగా ఉందాప్రదేశం. సుధ చిర్నవ్వులతో అతిథులు బహూకరించే వస్తువులు అందుకుంటూ లోనికి ఆహ్వానిస్తోంది. అంతవరకూ వచ్చిన తరువాత రాజశేఖరం కాళ్ళు తడబడుతున్నాయ్. అరుణ ఎలా ఊహిస్తుందోనని, పరి, పరి విధాల పోతున్న మనసు నిలద్రొక్కుకుంటూ ముందుకు కదిలాడు.

హలో... అన్నది మామూలు ధోరణిలో, విముఖతగా అరుణవైపు చూస్తూ సుధ.

హృదయ విదారకంగా ఒక చిరునవ్వు నవ్వాడు.

మీరు నా క్లాసుమేట్ రాజశేఖరం! అన్నది ప్రక్కనున్న వ్యక్తికి పరిచయం చేస్తూ,

గ్లాడ్ టు మీట్ యు...'న్నాడు సంతోషాన్ని కనబరుస్తూ అతను.

వీరు నావారు ... సిగ్గుతో ముంచించుకుపోయింది సుధ.

పేరు కరుణాకర్! అన్నాడు నవ్వుతూనే అవతలవ్యక్తి.

థ్యాంక్స్ ... అని ఈమె అన్నాడు సుధవైపు తిరిగి

తెలుసు! అన్నది సంకుచిత స్వభావతో

నిరుత్తరుడై ముందు కదిలాడు రాజశేఖర్. అనుసరించింది అరుణ. తను తెచ్చిన ప్రజెంటేషన్ ప్రక్కన కరుణాకర్ ఉండటంతో అందించలేక పోయాడు. సమయంకోసం వేచి ఉండక తప్పలేదు.

డిన్నర్ ప్రారంభమయింది. అంతా కులాసాగా కబుర్లలో మునిగిపోయారు. సమయం చూసి సుధను ఇవతలకు పిలచాడు. అందరికి కొద్దిదూరంగా నిలబడ్డారు. యేదోగా చూసింది ఆమె రాజశేఖరంవైపు. రాజశేఖరం దృష్టి మరల్చి—

సుధా! నీకోసం తీసుకొచ్చిన బహుమతి చేతికందించాడు.

చిరాకుగా ప్రక్కన ఉంచుతూ ఎందుకు పిలచావ్? అన్నది గంభీరంగా

ప్రజెంటేషన్ స్వయంగా అందించాలనే ఉద్దేశంతో!

అంత ప్రత్యేకత కలదా?

ఇప్పుడంత ప్రత్యేకత లేకపోవచ్చు. నా హృదయంలో భీష్మించు కూర్చుని నా జీవితంలో మరుపురానిది. ఎప్పుడూ దానికి ప్రత్యేకత ఉంటుంది! అన్నాడు వ్యథిత చిత్తంతో.

మీరు ఇక్కడున్నారా? రండి అంటూ వచ్చాడు కరుణాకర్.

విషాదవదనాన్ని పైకి కనుపించనీయకుండా పదండి అన్నాడు లేని చిరునవ్వు తెచ్చుకుంటూ రాజశేఖరం. కరుణాకర్ తో పిచ్చాపాటి మాట్లాడి, అల్పాహారాలు సేవించి వచ్చేసరికి, ఆదృశ్యం రాజశేఖరం హృదయాన్ని కలచివేసింది. తను ఇంతవరకు అరుణ సంగతి మర్చిపోయాడు. అందుకు ఫలితం—

సుధ, తన స్నేహితురాళ్ళు కలసి అరుణ మీద ఏవేవో ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. అరుణ నిరుత్తరంగా చూస్తుండి పోయింది. అంతకన్నా ఆమె చేయగలిగింది లేదు. ఆమె వేష, ఆమె భాష వేరు.

(తరువాయి 18 వ పేజీలో)

# ప రి ధి

(7 వ పేజీ తరువాయి)

ఆమెనుండి సమాధానం రాకపోయేసరికి పక, పకా నవ్వారు, సుధ, స్నేహబృందం. అరుణకు కనులవెంట నీరు తిరిగింది. తల వంచుకుంది. రాజశేఖరంలో కోపం ద్విగుణీకృతమైంది.

సుధా! ఆడపిల్లని అవమానపరచటం భావ్యంకాదు! అన్నాడు అరుణచేతిని తన చేతిలోకి తీసుకుంటూ,

అబ్బో! కాబోయే శ్రీమతా?

అవును! అని విసురుగా వెళ్ళిపోయాడు అరుణతో,

స్తబ్ధురాలై చూస్తూ నిలబడింది సుధ.

◆ ◆ ◆

ఎంతకీ నిదురపట్టక పచార్లు చేస్తున్నాడు రాజశేఖరం. అతని మనసు అరుణకు జరిగిన అవమానంపై కేంద్రీకృతమై నిలచిపోయింది. అశాంతికి నిలయమైంది హృదయం. ఛి ... ఛీ సుధ ఇంతచెడుగా ప్రవర్తిస్తుందని ఊహించలేదు అనుకున్నాడు. అవును. సుధ అవమానపరచాలనే ఉద్దేశంతోనే ఇలాచేసింది. తననే అవమానపరచి ఉంటే ఇంతగా బాధపడవలసిన అవశ్యత ఉండేదికాదు. అరుణ... యేమీ తెలియని అరుణ!

అబ్బో! కాబోయే శ్రీమతా! వెటకారంగా సుధ ప్రశ్న.

అవును! దృఢంగా తన సమాధానం,

–పదే, పదే గుర్తుకు వస్తుందా సంఘటన.

అరుణ నా భార్యా! కాదు......కాదు, ఎన్నటికీ కాదు. ఆ ఉద్దేశంతో ఆమెను ఎన్నడూ చూడలేదు కాని ... ఈ రోజు వ్యంగ్యంగా ప్రశ్నించిన సుధ ప్రశ్న వజ్రఘాతంలా తనమనసుని గాయపర్చింది హృదయంలో రేగుతున్న అవమానజ్వాలను అణచుకుంటూ 'అవును!' అన్నాడు ఉద్రేకంగా తను.

సుధకు హృదయంలేదు. ఆమె అభీష్టసిద్ధి కాలేకపోగా, హేళనచేస్తుంది. అవును ఆమె తప్పు లేదు. వెళ్ళటం తనదేతప్పు. జరిగిపోయిన సంఘటనలు హృదయాన్ని కల్లోలపరుస్తున్నా, గతాన్ని విస్మరించి, కేవలం స్నేహితునిలా ప్రవర్తించాలనుకోవటం తనదే పొరపాటు. తన ఆశయాలకు సంకెళ్ళు తగిలించింది సుధ. ప్రేమిస్తుంటూ తన కోర్కెలకు బలిచేసుకుంది. ప్రేమించాడు–మనస్ఫూర్తిగా ప్రేమించాడు తను ప్రేమఫలించి...యేకమైన ప్రేమతో ఈ లోకాన్నే విస్మరించి ... ప్రేమకు చిహ్నంగా తమ పేర్లు నిలచిపోతాయని ఆశించాడు. అందుకు అవసరమయితే పెంచి, పెద్దచేసిన అత్తయ్యను, తనతోపాటు అభిమానాన్ని, ఆప్యాయతను చూపుతున్న అరుణను దూరంగా ఉంచడానికి నిశ్చయించుకున్నాడు

ఎన్నో చెప్పింది హృదయాన్ని పులకింపచేసింది, నీవులేని క్షణం నిలువలేనంది తనకు అలానే అనిపించింది. కాలేజీకి వెళ్ళేవారు కాదు, కాలేజీ నెపంతో జూబిలీకో వెళ్ళి, ఎదురెదురుగా కూర్చుని ఒకరి కనుపాపల్ని ఒకరు చూచుకుంటూ, బాహ్య ప్రపంచాన్ని మరచి, తను ఊహించుకుంటున్న ఆనందభరితమైన లోకంలోని విహరించేవారు అలా ఎంతసేపు గడచేదో తెలిచేదికాదు. రోజూ జరిగే కార్యక్రమం అంతే. ఇరువురిలోనిగ్రహశక్తి నశించిపోయింది. యౌవ్వనం ఊపిరిపోసింది. రక్తాలు యేకమైనాయి.

కాలానికి వారిని పరామర్శించే తీరిక లేకపోయింది,

స్తంభించిన కాలాన్ని కదిలించడానికి వచ్చాడు కరుణాకర్.

అరుణ గదిలోకి వచ్చింది. రాజశేఖరం ఆలోచనలు విశ్రాంతి మందిరాని కేగాయి. నిశ్చింతగా ఆమె ముఖంలోకి చూడటానికి బిడియపడ్డాడు. ఏదో చెప్పాలనుకుంది, కాని చెప్పలేకపోయింది. లైటుఆర్పి వ్యాకుల హృదయంతో కళ్లు మూసుకున్నాడు రాజశేఖరం.

◆ ◆ ◆

సుధ జీవితంలో మలుపు తిరిగిన మాట నిజమే

హృదయపూర్వకంగా ప్రేమించింది రాజశేఖరాన్ని. కాని పరిస్థితుల ప్రభావం ఎలా దారితీసేది తను ఊహించుకోలేక పోయింది. అందుకే కాలుజారింది. తన సర్వస్వాన్ని రాజశేఖరం ప్రతిరూపంతో నింపుకుంది. కాలం దొర్లిపోతూనే ఉంది. కరుణాకర్ బావ వచ్చాడు. కరుణాకర్ బావకు, తనకు వివాహమని చిన్నప్పుడే నిర్ణయమయింపటు.

కరుణాకర్ నిజానికి అందగాడు కాకపోవచ్చు.

ఐశ్వర్యం కలవాడు.

రాజశేఖరానికి, కరుణాకర్‌తో పాటు తూగగల శక్తి, సామర్థ్యాలు లేవు. ఎందుకో ముందు ఇవన్నీ తనకు తెలిసినవి కావు. ఆలోచించి చూంటే తను ఈ స్థితికి దిగజారకుండా ఉండగలిగేదేమో! ఆ సమయంలో తనకు కనిపిస్తుంది ప్రేమ. రాజశేఖరంలోని ఆకర్షణ తనను ఉన్మత్తురాలిని చేసి అతనికి చేరువచేసింది. ఆలోచనాశక్తి, అప్పుడు తనకు కలుగలేదు. తను యేదో ఊహించుకున్నది. ఆ ఊహకు రూపాన్ని ఇస్తూ అందులో మిళితమై పోయింది.

కరుణాకర్ వచ్చాడు.

పెళ్ళిమాట ప్రస్తావించాడు నాన్న. తను సమాధానం ఇవ్వలేకపోయిందా సమయంలో

మౌనమే అంగీకార సూచకంగా తీసుకున్నారు సుందర్రావు గారు.

ఆమె హృదంతరంగంలో పోటీపడ్డారు రాజశేఖరం, కరుణాకర్ ఎటూ నిర్ణయించలేకపోయింది. అటు ప్రేమించిన ప్రియుడు! ఇటు బావ! ఎవరు?

కరుణాకర్ పిక్‌నిక్ యేర్పాటు చేసాడు. ఆమె హృదయాన్ని తన చేరువ చేసుకోవటానికి మరొకరోజు సినిమాకి మరొకరోజు ఎవరో స్నేహితుని ఇంటికి రోజు యేదో కార్యక్రమంవల్ల రాజశేఖరాన్ని అసలు కలుసుకోలేక పోయింది. కరుణాకర్‌పై ఆమె మనసుని పూర్తిగా తనవైపు మరల్చుకో గలిగాడు కరుణాకర్.

సుధ నిశ్చయానికి వచ్చింది.

కరుణాకర్ బావ ఎంత మంచివాడు, తన ప్రేమకోసం తాపత్రయ పడ్డున్నాడు తనని

హృదయంలో దాచుకొని లాలిస్తాడు. రాజశేఖరం పిచ్చివాడు, ప్రేమ అంటాడు కాని సుఖంగా బ్రతకటానికి ఆస్కారం లేదు. అతడు ధనవంతుడు కాడు. కరుణాకర్ బావకు యేలోపంలేదు. రాజశేఖరాన్ని వివాహమాడటానికి నాన్నగారు అంగీకరించరు. కరుణాకర్‌తో వివాహంకావడానికి నిశ్చయించుకుంది.

రాజశేఖరం ప్రజెంటుచేసిన ఆ వస్తువును చూడాలని ఉత్తేజితురాలై ఒంటరిగా తన గదిలో కూర్చుని పార్శిలు విప్పి తీసింది సుధ. అది చూడటంతోనే గుండెలు వేగాన్ని పుంజుకున్నాయి. చిరుచెమటలు పోసాయి. ఒక్కసారి గతస్మృతులు లీలగా మెదిలాయి. తను ఇక గతంతో పోరాడ దలుచుకోలేదు.

కాని ఎందుకో తనహృదయం నిశ్చలత్వాన్ని పొందలేకపోయింది. కరుణాకర్‌కు తెలిస్తే, తనను స్వీకరించగలడా? కలుషితమైన ఈ శరీరాన్ని .... ప్రేమా వేదనతో పతనమై పోతున్న రాజశేఖరాన్ని... యేమిటో పిచ్చెక్కేటట్లు ఉంది.

రాజశేఖరం తన నింకా మర్చిపోలేదా? ప్రేమిస్తున్నాడా? అరుణతో తన వివాహం ఎందుకు స్థిరపరచుకున్నాడు? అరుణనుకాదని తనని ఆశ్రయిస్తే రాజశేఖరాన్ని ప్రేమించ గలదా? కరుణాకర్ మాటేమిటి?

ఆలోచనల తాకిడికి మనసు మొద్దుబారింది.

ఆలోచనా రహితంగానే, తదేకంగా ఫోటోను చూస్తూ, కూర్చుండిపోయింది.

◆ ◆ ◆

రాజశేఖరం బద్ధకంగా లేచాడు.

రాత్రి చాలాసేపటివరకు నిదురపట్టింది కాదు. ఆఫీసుకు వెళ్లాలనిపించలేదు. వెళ్లక తప్పిందికాదు. ఈ రోజు తన ప్రవర్తనకు తనకే సిగ్గువేసింది. భోజనానికి కూర్చుంటూ పీటమీదకు బదులు, క్రింద చతికలపడ్డాడు. అయిదు నిమిషాలలో పూర్తయే భోజనం అర గడిచింది. అదోలా చూసింది అత్తయ్య రంగాజమ్మగారు అన్యమనస్కంగా ఆఫీసుకు వెళ్ళాడు

ఫైళ్లలో తనగతమే ముద్రించినట్లుగా ఉంది. సుధ అవహేళనగా నవ్వినట్లనిపించింది.

రాజశేఖరానికి యేనాడు కలగని విరక్తి ఈనాడు కలిగింది జీవితంమీద తను ఈ ప్రదేశానికి దూరంగా వెళ్ళిపోవాలి. లేదు ఈ ప్రపంచాన్నుంచే శాశ్వతంగా వెళ్ళిపోవాలి. ఎవరికోసం తను ఆశాసౌధాలు నిర్మించుకున్నాడో వాళ్ళే కాలదన్నారు. సుధకరుణాకర్‌ను వివాహమాడ్తోంది. తను జీవించటం దుర్లభం. తన కళ్ళఎదుట సుధ మరొకరికి భాగస్వామి కావటం తను చూడలేడు. హృదయాన్ని ఎవరో సమ్మెటతో కొట్టినట్లయింది. తనది ప్రేమ. సుధ సుఖించాలంటే తను దూరం కావాలి. ఇన్నాళు అణుచుకున్న బలవంతపు కోర్కెలు హృదయాన్ని ఛిద్రం చేస్తున్నాయి.

సుధ యేనాడు కరుణాకర్‌తో చేయి కలిపిందో, ఆనాడే తనజీవితం మోడువారింది. చనువుకు స్వస్తి. బ్రతకాలనిలేదు. కాని— ఇన్నాళ్లు తల్లి, దండ్రుల కొరతతీర్చి, చిన్నతనంనుండి పెంచి, పెద్దచేసిన అత్తయ్య, అమాయకపు అరుణ, .. తెలిసి ఉండివాళ్ళకు అన్యాయం చేయలేడతను ... కానీ బ్రతకాలని పించడంలేదు.

ఈ నాటితో బంధాలు తెంచుకోవాలి.

అత్తయ్య అడ్డు వస్తుంది!

—అవును. అరుణకేం తెలుసు, లోకజ్ఞానంలేదు. భగవంతుడు ఆమెను వంచించాడు. ఆమె జీవితాన్ని వెలేసాడు. అత్తయ్య ఆశలు తనమీద నిలుపుకుంది. ఆమె అంతర్యం తనకు తెలుసు. అరుణని వివాహం చేసుకోవాలి. యేలోపంలేని అరుణ మూగదని తెలిసి ఎవరు వివాహానికి ముందడుగు వేస్తారు. తను అరుణకు కావలి! కాని తనకు ఎవరూ అక్కర్లేదు.

జీవితం పరిహాసిస్తుంది!

చిన్నతనాన్నే తల్లి, దండ్రులు ఎందుకు వెళ్ళిపోవాలి?

ప్రేమించిన ప్రియురాలు తన మనసుని చిన్నా - భిన్నంచేసి ఎందుకు అవహేళన చేయాలి? తను ఎవరికోసం బ్రతకాలి? తనకు ఎవరూలేరు ఈ లోకంలో! కాని మూగదయినా పవిత్రహృదయంకల అరుణ యేం చేస్తుంది? తనజీవితం ఇంతేనని రోదిస్తుంది! ఆత్మఘోషతో పరితపిస్తుంది—

'సార్! అయ్యగారు పిలుస్తున్నారు!' అన్నాడ ఆఫీసు ప్యూన్ వచ్చి.

రాజశేఖరం ఆలోచనలు తెగిపోయాయ్ నిర్వీర్యుడై ఆఫీసర్ వద్దకు వెళ్ళాడు.

'ఇవి అర్జంటుగా పంపాలి ...' యేవో అందించాడు ఆఫీసర్.

తను ఈ పరిస్థితులలో ఆఫీసు పని యేం చెయ్యగలడు? ఒకటి చేయబోయి మరొకటి చేస్తే!

సారీసార్ రెండురోజులు శెలవు కావాలి!

గెటవుట్ ... అన్నాడు ఆఫీసర్.

ఫలితంగా రిజిగ్నేషన్ కాయితం అక్కడ వుంచి బైటకు నడిచాడు రాజశేఖరం.

◆ ◆ ◆

కరుణాకర్ దేనికోసమో సుధ గదిలోని టేబుల్ సొరుగులన్నీ గాలిస్తున్నాడు లోపల వన్నీ బైటకు లాగుతున్నాడు. రాజశేఖర ప్రజెంటుచేసిన ఫోటో బైటపడింది. క్షణకాలం స్తబ్ధుడై, తదేకంగా దానిని పరికిస్తూ, ఉండిపోయాడు. తన తప్పిదనానికి విచారించాడు. యథావిధిగా అన్నీ సర్ది తనగదిలోకి వెళ్ళాడు.

సుధ తననెందుకు ఇలా మోసం చేస్తోంది?

రాజశేఖరాన్ని ప్రేమించి, తనపై ఎందుకు మనసు మరల్చుకుంది? ఇప్పుడు వారి ప్రేమ కొనసాగుతుందా? ఆ రోజు బర్త్‌డేకు రాజశేఖరం వెంటవచ్చినామె ఎవరు? ఇత్యాది ప్రశ్నలతో సతమతమౌతూ, చాలాసేపు తీవ్రంగా ఆలోచించి యేదో నిర్ణయానికి వచ్చాడు.

◆ ◆

పరాకుగా తన గదిలోకి వెళ్ళాడు రాజశేఖరం.

అరుణ కాఫీతో వచ్చింది.

కాఫీ త్రాగాలని లేదు, కాని అరుణ ముఖంలోకి చూసేసరికి త్రాగక తప్పిందికాదు. కాళ్ళదగ్గర కూర్చుంది.

అరుణ ...! అన్నాడు.

—వ్యాకులపడింది అరుణ అర్థంకాకున్న

ఇలారా! అని చేయి అందుకొని దగ్గరగా కూర్చోబెట్టుకున్నాడు.

అరుణ ముఖం వంచుకుంది. వేడి కన్నీటి బొట్లు రాజశేఖరం చేతిమీద పడ్డాయి.

మనసులోని ఆవేదనను కప్పిపుచ్చుకుంటానికి ప్రయత్నిస్తూ ఆమె ముఖాన్ని లేవనెత్తి తన వైపు తిప్పుకున్నాడు.

క్షణం ... అలాగే చూసుకున్నారు ఇరువురు ?

భగవాన్ ! అరుణకు ఏం తక్కువని మూగదానని చేసావ్ ? అనుకున్నాడు. ఎందుకో అరుణను దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకోవాలనిపించింది. అరుణకు కనులవెంట నీరు తిరిగింది.

ఆమె భావాన్ని చదవాలని ప్రయత్నించాడు. రాజశేఖరం.

అరుణ మూగదయినా సామాన్య స్త్రీ కాదు ! అనుకున్నాడు.

తను అరుణను ఎందుకు ప్రేమించలేదు ? అనే ప్రశ్న ఉద్భవించింది అవును. ప్రేమించాలి ! అరుణను ప్రేమించాలి ! సుధను మరచిపోవాలి ! పిరికివాడులా తను ఆత్మహత్య చేసుకోకూడదు. తనకు కావలసిన వారంతా ఉన్నారు. అత్తయ్య – మూగదయినా పవిత్రంగా ఆదరించగల అరుణ. అరుణ తన భార్య ! మరోకసారి అనుకున్నాడు. ఎంతో తృప్తిగా ఉన్నట్లనిపించింది.

అత్తయ్యా ! పిలిచాడు రాజశేఖరం.

అరుణ ఎందుకన్నట్లు చూసింది.

ఆమె వచ్చింది. తల్లి రావటంతో లేచి నిల్చుంది అరుణ.

అత్తయ్యా ! వీలైనంత త్వరలో ముహూర్తం పెట్టించు ! అన్నాడు అరుణవైపు ఓరగా చూస్తూ—

♦ ♦ ♦

సాయంత్రం ఏడుగంట లయింది

రాజశేఖరం ఆహ్వానాన్ని పురస్కరించుకొని సుధ, కరుణాకర్‌తో వెళ్ళటానికి నిశ్చయించుకొని అతని గదిలోకి వెళ్ళింది. కరుణాకర్ లేకపోగా అతను సామాను లేదు గదిలో టేబిలుపై యేదో కాయితం మడతపెట్టి ఉంది. మడత విప్పింది —

సుధా — !

చేసిన నేరాన్ని కప్పిపుచ్చాలని ప్రయత్నించావ్ ! నీవు - రాజశేఖరం ప్రేమించుకున్నారు. ఆ విషయం గ్రహించాను. ఆధారం నా సామానులో ఉన్న ఫోటో, ఇంత తెలుసుకున్న తరువాత నీకు మనసులో స్థానాన్ని ... చెప్పు వివాహం ... బలవంతాన నా మనసు నీ మీదకు మరల్చు లేను. యేవో ఆశలు పెంచుకున్నాను. నిరర్థకమైనవి అయినా నేను విచారించటంలేదు. నీగురించె నా విచారం — క్షంతవ్యుడ్ని.

శెలవ్

కరుణాకర్.

సుధకు ముచ్చెమటలు పోసాయ్. నిలద్రొక్కుకో లేకపోయింది.

రామదాస్ ! నౌకరును కేక వేసింది.

యేంటండీ... ! అన్నాడు వృద్ధనౌకర్ రామదాస్.

కరుణాకర్ ఎంతసేపయింది వెళ్లి ?

అరగంట అయి ఉంటుందండి ! సమాధానం.

అరగంట ముందు తను తోటలో ఉంది. దారుణం. ఇప్పుడు ట్రైను ... అప్పుడే జనతా ఉంది. గబ, గబా బైటకు నడిచింది.

స్టేషన్‌లో అడుగుపెట్టేసరికి, జనతా అదే క్షణంలో యిటు కరుణాకర్‌తో కదలిపోయింది.

నిస్పృహాగా ప్లాట్‌ఫారం, సిమెంటు బెంచీపై చతికిలపడింది కుమారి సుధ — !

సుముహూర్తన, రాజశేఖరం అరుణకు వివాహం జరిగిపోయింది

—o—

## సంకర మొక్క జొన్న

(5 వ పేజీ తరువాయి)

### రసాయనిక ఎరువులు

మీ పైరు అధికమైన దిగుబడి నివ్వాలంటే ఎకరాకు 38 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరామ్లము 20 కిలోల పొటాష్యూ వేయండి మీ పొలం మట్టి పరీక్షించినట్లంతే ఆ ఫలితాల ననుసరించి ఎరువుల మోతాదులు మార్చండి

విత్తనాలు విత్తేటప్పుడే. నత్రజని ఎరువులో మూడవ వంతూ ఫాస్ఫేటు ఎరువు మొత్తమూ, పొటాష్ ఎరువు మొత్తమూ వేయండి విత్తనాలకు రెండు మూడంగుళాలు దిగువ. విత్తనాల వరుసకు మూడంగుళాలు ఎడంగా ఎరువులు వేయండి.

విత్తిన ఒక నెల తర్వాత మూడవ వంతు నత్రజని ఎరువు వేయండి. మిగిలిన మూడవ వంతు నత్రజని ఎరువు విత్తిన రెండునెలల తర్వాత, అనగా కండె ఏర్పడబోతుండగా వేయండి.

మీ ప్రాంతంలో గనుక అధిక వర్షాలు - పడేటట్లయితే నత్రజని ఎరువులో సగం విత్తేటపుడూ మిగతా సగం ఇంకొక నెల తర్వాత వేయండి.

### అంతరకృషి

విత్తిన 15 రోజులకు గుంటక తోలి కలుపు తీయండి. రెండవసారి మూడవసారి నత్రజని ఎరువు వేయడానికి ముందుగా కలుపు మొక్కలు పెకలించండి. భారీ వర్షాలు రానున్నాయని తెలిస్తే రెండవసారి రసాయనిక ఎరువులు వేశాక కుదుళ్ళ దగ్గర మట్టి త్రవ్వి ఎగదోయండి ఇందువలన వేసిన రసాయనిక ఎరువులు వాన నీటితో కొట్టుకొనిపోవు పొలంలో ఎక్కువగా వున్న నీరు నడిచిపోవడానికి వీలు ఏర్పడుతుంది.

నీరు లేక ఆకులు చుట్టుకొనిపోకుండా చూడండి, తగు సమయంలో నీరు పెట్టండి. పూత సమయంలో పైరు వడలిపోతే మీ పైరు దిగుబడి తగ్గిపోగలదు వాననీరు పొలంలో నిలిచినా ప్రమాదమే కనుక ఆ నీటిని బయటికి తీసివేయండి

### సస్యరక్షణ

క్రమం తప్పకుండా సస్యరక్షణ చర్యలు తీసుకోండి

1) బోరెర్ పురుగులనుండి, మిడతలనుండి పైరుని కాపాడే దుకై

(తరువాయి 22 వ పేజీ)